# హత్యకాని హత్య

డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి



అప్పటికి దేవేంద్రుడి లోకం ప్రశాంతమైన స్థితిలో ఉన్నది. దేవతలు, మధుర పానీయాల్లో, సురాపానంలో మునిగి తేలుతున్నారు దేవతలు. అంతలో కొందరు మేనక నాట్యం చూస్తాం, ఊర్వశి నాట్యం చూస్తాం అని చిలిపిగా పట్టు గోష్ఠానికి తయారయ్యారు.

అప్పుడే పనిలేని ఏ పిట్టలో పడని 'సమతా మమతలు' అనుకుని దేవేంద్ర సభలో విహారానికి సిద్ధపడి దిగారు.

"మమతా! ఏమిటి దేవతలంటే? మన మంతా దేవతలం అనుకుంటాం. అదే మనకు ఒక పెద్ద గర్వం. మనకు కావలసిన శక్తి ఉన్నాయి. కాని మనలోని విభేదాలు, అహంభావాలు, మదమాత్సర్యాలు మానిపిస్తుంటాయి. మన గంధర్వ కిన్నెరలు మన ఆటలకు పాటలకు, దేవేంద్రుని సంతోషపెట్టడానికి ఉపయోగపడతారు. ఇటువంటి కోరికలు తీర్చటం కావటం లేదు" అంది సమత.

"సరేకాని, భూలోకంలో మనుష్యులు కొల్చేది. పూజించేది భారతదేశం ఒక్కటే. తక్కిన దేశాలవారు మనమంటే చాలా హీనంగా చూస్తారు. భరతఖండం చాల ప్రాచీనమైంది, ప్రకృతి అంద చందాలు మానవుని అందచందాలు తనివిదీరా వీక్షించి, ఒంటి అందచందాలు కూడా భారతదేశం ఒక్కసారి దర్శించి వస్తాం." అంది మమత.

"సరే, సరే" అనుకొని భూలోకానికి దిగే ప్రయత్నాల్లో ఉన్నారు.

అంతలో "ఘనత" వారిద్దరి ప్రయత్నాలు వారి మనస్సులోని ఉద్దేశాలు ఎక్కడిదాక పని గట్టిందో వారిని వెంబడించింది.

సమత స్వార్థంగా ఉండాలను, మమత, మమతలు మానవులను వెంబడిస్తాం; బాగు చేద్దాం, నేలాన్ని మనిష్యం చేద్దాం అనుకుంటే ఘనత వారి ప్రయత్నాల్ని విచ్ఛిన్నం చేయాలను కుంది. కనుక తనానికి 'ఘనత' అనే పేరు అందుకని ఘనత కూడా వారిని వెంబడించింది.

అలా సంచారం చేస్తూ, భూలోకంలో ఒక చిన్న బస్తీని చేరుకున్నారు. అది ఊరి వెలుపల, ప్రకృతి నిండు యవ్వనంతో విరాజిల్లు తున్నది. చూపరులకు ఆనందం కలిగిస్తున్నది. ఆ పచ్చని తోటలు, కళ కళ లాడే ఆ పంట భూములు, ఎవర్ని అయినా ఆనంద తరంగాల్లో ఓలలాడిస్తాయి.

ఆనందంతో ఉక్కిరి బిక్కిరియిన సమతా మమతలు ఒక తోటలోనికి ప్రవేశించారు. ఆ తోట మధ్య ఒక దివ్యమైన భవనం. అప్పుడే ఆ తోట యజమాని, తోట మాలిని పెంపలు వాయిస్తూ, "ఈ చెట్టు పళ్ళు ఎవరు దొంగిలించారు.? ఆ గులాబీలు ఎవరు కోశారు? ఆ చెట్టు నీవు

(మిగతా 39వ పేజీలో)

లేడీస్ ఫస్ట్



అప్పుడు స్త్రీలకు కావలసిన అన్ని రకముల అధునాతన వస్త్రములు మాత్రమే లభించేవి.

కాని యిప్పుడు పురుషులకు కూడా అలాటి అవకాశము కల్పించాము.

అంతేకాదు, మన్నికకు పేరుగాంచిన గ్వాలియర్, హార్వే, డి. సి. యం., యస్. కె., రేమాండ్సు మిల్లుల షెర్టింగ్, టెరిన్, టెరికాట్ సూటింగ్సు, షర్టింగ్సు లభించును.

క్రెప్లాన్ సూటింగ్సు సరిక్రొత్త రకములు వచ్చియున్నవి.

femina

ఫోన్ నెం. 61655

ఫెమినా

ఏ. కె. హాస్పిటల్ రోడ్,

గవర్నరు పేట,

విజయవాడ-2.

గుర్తించ గలరు. 1973 జూలై నెలలో ఆంధ్ర యూనివర్శిటీ వారు రెండేండ్ల క్రితం నియమించిన "భాషా సంఘం" వారు తమ రిపోర్టును సమర్పించారు. అందులోని విషయాల్ని స్థూలంగా వార్తా పత్రికల్లో ప్రచురించారు. ఆ కమిటీవారు అత్యధిక మెజారిటీతో వ్యావహారిక భాషే పఠన పాఠ నాలకు యోగ్యమని ఆమోదించారు. ఈ విషయం తెలుగు బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యులకు తెలియదా? అయినప్పుడు వ్యావహారికాన్ని దూషించే "భవ్యభారతి" పుస్తకాన్ని వచ్చే ఏడాదికి గూడా పాఠ్యగ్రంథంగా నిర్ణయించటంలోని సామంజస్యం ఏమిటి? 1974 మార్చి 29వ తేదీన గుంటూరులో సమావేశమైన అకడమిక్ కౌన్సిల్ "శిష్ట వ్యావహారికం" లో గూడా విద్యార్థులు సమాధానాలు రాయవచ్చునని ఆమోద ముద్ర వేసింది. ఈ పరిస్థితులలో ఈ పుస్తకాన్ని పాఠ్యగ్రంథంగా నిర్ణయించడం ఆంధ్ర యూనివర్శిటీ విధానానికి (Policy) విరుద్ధం కాదా?

ఆధునిక ఆంధ్ర కవిత్వంపై సిద్ధాంత వ్యాసాలు రాసినవారికి మన యూనివర్శిటీలు పి హెచ్. డి. డిగ్రీలు ప్రసాదిస్తున్నాయి. డాక్టరు నారాయణరెడ్డిగారి సిద్ధాంతవ్యాసాన్ని ఉదాహరణంగా పేర్కొనవచ్చు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నవ్య కవిత్వ గ్రంథాలకు బహుమతులిస్తున్నారు. బాల గంగాధరతిలక్‌గారి "అమృతం కురిసిన రాత్రి", సినారెగారి "మంటలు- మానవుడు" లాంటి గ్రంథాల్ని ఉదాహరణగా పేర్కొనవచ్చు. కాని నవ్య కవిత్వాన్ని విపరీతంగా నిరసించి దూషించే పుస్తకాల్ని విద్యార్థుల చేత తప్పనిసరి పాఠ్యగ్రంథాలుగా చదివించటం అర్థహీనమైన విషయం. తెలుగు పాఠ్యగ్రంథ నిర్ణేతలు "యూనివర్సిటీ" నుంచి క్రిందికి దిగిరావాలి. సృజనాత్మక విలువగలిగిన గ్రంథాల్ని పాఠ్యపుస్తకాలుగా నిర్ణయించాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ ఎస్. ఆర్. రామమూర్తిగారి అధ్యక్షతన నియమించిన "పరిశీలక సంఘం" కూడా తెలుగు ఉపవాచకాల్లోని భాష శిష్ట వ్యావహారికంగా ఉండాలని నిర్ణయించింది. తెలుగులో ఈనాడు మంచి సాహిత్య విలువ గలిగిన నవలలు వ్యావహారిక భాషలో వెలువడుతున్నాయి వాటిని ఉపవాచకాలుగా నిర్ణయించాలి. ఆధునిక పద్య భాగం పేరిట ప్రాచీన సంప్రదాయ బద్ధంగా రాసినవాటిని నిర్ణయించడం వదలి గేయ కావ్యాలు ముఖ్యంగా వాటిని మోడరన్ పొయిట్రీగా నిర్ణయించాలి

★

# హత్యకాని హత్య

(15 వ పేజీ తరువాయి)

లేక ఎండిపోతూంది." అరుస్తూన్నాడు.

ఆ దృశ్యాన్ని కన్నులారాచూచిన సమతా మమతలు హృదయం చెరుగ్గా, గద గదా వణికారు.

"ఏమిటి, ఏమి సంస్కారం? ఏమిటి వీరి నాగరికత? గొడ్డును కొడితే అరవలేదు. దానికి నోరు లేదు కాబట్టి. మనిషికి నోరున్నా ఆ బాధను సహించి, నోరు మెదపలేకున్నాడు. ఈ దేశంలో హీన జాతివారిని పశువులుగా చూస్తారు కాబోలు." అని సానుభూతి మాటలు వారిద్దరు చెప్పుకున్నారు.

ఆతోట యజమాని. ఎత్తు,లావు బ్రహ్మాండంగావున్నాడు ఆ ఊరికి ఒక పెద్ద మోతుబరి నెనుంచి క్రిందిదాకస్వదేశీధవళవస్త్రధారి. రాజకీయాల్లో, ప్రభుత్వంలో ఆయన ఆక్రమించవలసిన హోదా లేదు లేవు. వారి ఆస్తి వివరాలు వారికే తెలియవు. వారి ఈ ఆస్తంతా వారి జీవితకాలంలోనే సంపాదించాడు.

వారికి అన్న తత్త అంటూ ఏం లేదు. ఆటంబాంబు ప్రేలితే, జనించే ఎన్నో లక్షల డిగ్రీల వేడి జీవరాశిని వంటి లిప్తధ్వంసం చేస్తుంది. వారలాకాదు. వారి పల్లెని మాటల్లో, దేన్నయినా, ఎవర్నయినా ధ్వంసం చేయగలరు.

ఈ వివరాలన్నీ సేకరించిన, సమతా మమతలు ఊళ్ళోకి బయలు దేరారు. ఇరుకు వీధులు, ఒకరిమీద ఇంకొకరు నడిచే జన సందోహం. దుర్గంధ వాయువుల్ని వదిలే మురికి కాల్వలు, ధూళితో, చెత్తతో నిండిపోయిన రస్తాలు - వీటిని చూచి, ఇదేనా భారత దేశం సాధిస్తూన్న ప్రగతి అనుకున్నారు.

అలా ఇంకొంచం దూరం నడిచారు. పంచములకు, సవర్ణులకూ, విద్యార్థులకూ మధ్య జరిగే యుద్ధాలు, ఒకే భాషీయుల మధ్య కొట్లాటలు, లేమితనం, భిక్షాటనం, మోసాలు, ఖూనీలు — ఇదేనా భారత్ సంస్కృతి అని నివ్వెర పోయారు.

ఇంకా కొంతదూరం సాగారు. అదొక స్త్రీల పాఠశాల. సాయం సమయంలో ఇళ్ళకు తిరిగి వెళ్లతున్న యువతుల్ని చూశారు.

వారిలో వన్నెగా, పొడువుగా, నాజూగ్గా కాంతుల్ని ఈనే ఒక అమ్మాయిని చూచారు. ఇదే కాబోలు భారత స్త్రీ అందం!!: కాని ఏం లాభం? తైల సంస్కారం లేని జుట్టు, శరీరాన్ని కప్పిన అతుకులు వేసిన బొంతలు, రక్షణ లేని పాదాలు. నీరసం ఉట్టిపడే శరీరం.

ఆ యువతిని చూచి, విస్మయం పొంది, ఆమెను వెంబడించారు. ఆమెతో ఇద్దర్లు చేరారు ఒకే మంచం పట్టే ఇల్లు. కొన్ని చింకిచాపలు అది ఒక ప్రభుత్వ చిన్నతరగతి ఉద్యోగస్తుని ఇల్లు.

ఆ అమ్మాయి తండ్రి ఆ ఇంట్లో ఒక మూల దిగాలుగా కూర్చున్నాడు. వారు వెంబడించిన అమ్మాయి పేరు లత, లతాంగే కాని ఏం ప్రయోజనం?

కూతురు ఇంట్లోకి రావటం చూచిన ఆ తండ్రి. 'అమ్మాయి, ఇటుచూడు' అన్నాడు.

"ఏం లేదమ్మా, మా ఆఫీసర్ గారు చాల మంచివారు, ఆయన విశ్రాంతి గృహంలో ఉన్నారు. నిన్ను చూడాలి. అన్నాడు.

"నాన్నారు, మీ ఆఫీసర్ గారికి కనీసం యాభై ఏళ్ళున్నా ఉంటాయి కదా: నన్ను చూట్టం ఏమిటి?" అన్నది.

అదికాదమ్మా. అతనితో పాటు ఒక స్నేహితుడు కూడా వచ్చాడు. ఆ స్నేహిత



కి నచ్చితే అతని కొడుక్కి...."

"అదికాదండి, నచ్చితే, మీ ఆఫీసర్ స్నేహితుని కొడుక్కి, మనకు సాపత్యం ఎక్కడ? అర్హతలు ఎక్కడ?"

"ఏమోనమ్మా. నీ అదృష్టం ఎలాఉందో నీ నగుమోము చూస్తే, సరే అంటే, నాకు కావలసిం దేమి ఉంది? ఉన్నవాటిల్లో మంచి బట్టలు ఏరుకొని, తయారు కామ్మా?"

"మీ ఇష్టం" అని పెళ్లి చూపులకు తయారయింది.

సమతా మమతలు గుసగుసలు ప్రారంభించారు. వారిసానుభూతి ఇంకా లత మీద పెరిగింది. లత మోముచూచి, ఏవిధంగానైనా ఆమెకు సాయపడాలను కున్నారు. ఆ ఆఫీసర్ స్నేహితుని మనస్సు మరింత మెత్తన చేసి, లతకు వారి కుటుంబంలో ఒక స్థానం కల్పించాలనుకున్నారు.

అలా అనుకుంటూ సమతా మమతలు హుటా హుటీగా విశ్రాంతి భవనం చేరుకున్నారు.

"ఏమండీ ఆఫీసర్ గారు. మీ తాచేదారు, అన్నట్టు, వాళ్లమ్మాయిని పెళ్లి చూపులకు తీసుకరాలేదు. నాకా అమ్మాయి నచ్చితే, బేషుగ్గా మా కోడలిగా చేసుకుంటాం."

"తొందర పడకండి. మావాడు చాల ఉత్తముడు. అతని కాబోయే కూతురు కూడ ఉత్తమురాలే. ఈ వివాహమే జరిగితే, ఒక పర్వదినంగా భావిస్తాను" అన్నాడు.

అలాగే అనుకొని ఇద్దరూ లతకోసం ఎదురు చూస్తున్నారు.

చుప్పనాతి ఘనత వారి సంభాషణల్ని వింటూన్నది. వారి సంభాషణలు బాధగా ఉన్నాయి. ఆ ఆఫీసర్ స్నేహితుడు, చాల ఉన్నత కుటుంబీకుడు. ఆ అమ్మాయి ఒక చిన్న కుటుంబీకురాలు. పొత్తు ఎలా కుదురుతుంది. ఇది "సమతా మమతలు" నా మీద పన్నిన కుట్ర. వారి ప్రయత్నాలు సర్వవేళల వమ్ముచేసి భగ్నంచేయాలి.

అంతలో ఆ విశ్రాంతి గృహం ముందు ఒకరిక్షా ఆగింది. లత, తండ్రితో దిగింది.

లతను పై నుంచి క్రింద వరకు పరికించిన, 'ఘనత' ఆ సౌందర్యాన్ని చూచి ముగ్ధురాలయింది. అందమంటే. ఆమె పొత్తై. వినయవిధేయతలతో చూడ ముచ్చటగా ఉంది.

ఆ ఆఫీసరు స్నేహితునికి కోడలే కాదు, దేవేంద్రుని కోడలు కాగల అర్హతలున్నాయి అని తనలోనే అనుకుంది.

ఆఫీసర్, అతడి స్నేహితుడు లతను చూచారు. సంతోషంతో స్వాగతంచెప్పారు. ఆమె రూపురేఖా విలాసాలు చూచి మురిసిపోయ్యారు.

ఆఫీసర్ లతకు కుర్చీచూపి కూర్చోమని సైగచేశాడు. లత వెనకముం దాడుతూంటే,

"కూర్చోమ్మా! మనమంతా ఒక్కటే" అని అన్నాడు.

ఆఫీసర్ స్నేహితుడు లతను కుశల ప్రశ్నలు వేశాడు. క్లాసులో మంచిమార్కులు వస్తాయని తెలుసుకున్నాడు. పై చదువుకూడ తన కోడలుగా ఇవ్వవచ్చుననుకున్నాడు. అన్ని పరిస్థితులు లతకు అనుకూలంగా ఏర్పడాయి.

అంతలోనే అవన్నీ చూస్తూన్న ఘనతకు కన్నుకుట్టింది. పళ్లు కొరికింది. ఇది ఎలా జరుగుతుందో చూస్తానన్నది.

అదే తడువుగా ఆఫీసర్ స్నేహితుని హృదయగవాక్షాల గుండ హృదయంలోకి ప్రవేశించింది. అతని శరీరంలో ప్రతి అణువునూ "ఘనత"లో నింపింది. "సమతా మమతల్ని బయటకు గెంటింది.

వెంటనే అతని శరీరంలో ఒక కుదుపు వచ్చింది. హఠాత్తుగా వింత వింత అనుభూతుల్ని పొందాడు.

"ఏమిటి ఈ లతలో ఘనత?" అని ప్రశ్నించుకున్నాడు. ఆ ప్రశ్నకు జవాబు రాలేదు. రాదు కూడ.

వెంటనే స్నేహితుడు ఆఫీసర్ వైపు చూచాడు. లతను పంపించు; తన వారితో సంప్రదించి వివరాలు తెలుపుతా నన్నాడు.

అంతే! వివరాలకు నెలల తరబడి ఎదురు చూశాడు లత తండ్రి. ఆఖరికి నైరాశ్యాన్ని పొందాడు.

'సమత' చిత్తయింది, 'ఘనత' నవ్వింది.

అది ఒక రాత్రివేళ. బాగా ప్రొద్దుపోయింది. లత తండ్రి చాలా ఆలశ్యంగా ఇల్లు చేరాడు. ఎందుకో లత పట్టీపట్టని నిద్రను అనుభవిస్తుంది. తండ్రి రాగానే సంభాషణ వినాలనినిద్ర నటించింది.

"ఏమండీ, ఏమైంది మీ దగ్గర బంధువుల అబ్బాయి సంబంధం?" అని లత తల్లి అడిగింది.

"ఏముంది. మనమ్మాయి అంద చందాల్తో పనిలేదంటూ, గుణగణాలు అంతరించాయంటే నట. ఆయనగారికి నెలకు మూడువందలు జీతమట. పెద్ద పెద్ద వారు వారి చుట్టూ తిరుగుతున్నా ఏ సంబంధం నిర్ణయించలేదట. నన్ను ఒక ఈగ, దోమ, లాగ చూశారు, తిరిగి వచ్చాను. లతకు వివాహం ఈ జన్మలో చేయగలవా అనే ప్రశ్న ప్రతిఘడియా వెన్నాడుతూనేవుంది"

ముసుగులో ఉన్న లత అంతా విన్నది. తన భవిష్యత్తేమిటని ప్రశ్నించుకుంది. తల్లిదండ్రులకు తానొక గుదిబండయ్యానని, ప్రతిబంధకమయ్యానని తల్లడిల్లింది.

సమాధానాలు రాని ప్రశ్నలు ఆమెలో ఉద్భవించాయి. నిస్పృహలో పడ్డది. నిస్పృహ అనేది మానసిక తత్వశాస్త్రంలో ఒక కఠినమైన పేజి ఆ మానసిక రుగ్మతకు లొంగినవారు వ్యక్తిత్వాన్నే కోల్పోతారు. అతి సున్నితమైన, మృదు మధురమైన ప్రేమలను దూరమౌతారు. అగమ్యమైన, అగోచరమైన దారిలో పడతారు. ఆ దారంతా చీకటి మయంగా ఉంటూంది. ఆ దారిలో నడిచే వారికి, ఏమీ కనిపించవు.

అట్టి స్థితిలో పడింది లత - సుతిమెత్తని లత ఒడుదుడుకులకు, ఉద్రేకాలకు, తట్టుకోలేదు, పాపం!

తల్లి బెట్టపని మీద వెళ్ళింది. లత ఒంటరిదైంది. తల్లిదండ్రులఫొటోను గోడ మీద నుంచి దింపింది. ఫొటో ముందుపూల నుంచింది.

అంతే. ఎంతకూ తలుపులుతెరవడంలేదు. లత తల్లి తలుపుల్ని పగలగొట్టించింది. ఆ దృశ్యాన్ని చూచింది

కిరోసిన్ మంటల్లో. లత చర్మం, దుస్తులు ఒక్కటై, అట్టగా మారింది. తుదిక్షణాల్ని ఎదురు చూస్తున్న లత కళ్ళు తండ్రి కోసం ఎదురు చూస్తున్నాయి.

మంటల వేడికి ఆవిరయిన లత కళ్ళలో నీరు లేదు.

గుండెలు బాదుకుంటూన్న తల్లితో "స్త్రీగా ఈ దేశంలో పుట్టి నందుకు, ఆత్మాహుతి" అని చివరగా చెప్పింది లత.

"మమత" పిచ్చిదైంది. "ఘనత" తన ఘన విజయానికి "సమతా మమతల" వేపు చూస్తూ వికటాట్టహాసం చేసింది.

Edited, Printed and Published on behalf of Naveenandhra Printing, Industrial and Agricultural Company (P) Ltd. by M. Nagabhushanam, at Swatantra Art Printers, Vijayawada - 4.